# ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు: పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుభాకాంక్షలు తెలిపారు.భక్తి శ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని,పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ,మట్టి గణేష్ విగ్రహాలను వినియోగిద్దాం...పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను జరుపుకుందామన్నారు.విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలు,శాంతి, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

సోమవారం | 14 | సెప్టెంబర్ | 2026 ◆ పేజీలు : 6


# 17,618 అడుగుల ఎత్తులో తెలంగాణ పోలీస్ పతాకం

- ఖర్దుంగ్ లా ఛాలెంజ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ పిల్లి రాజు
- 72 కి.మీ. అత్యంత కఠినమైన పరుగు.. 250 మంది పాల్గొంటే చివరి దశకు చేరిన 110 మంది
- పిల్లి రాజును ప్రత్యేకంగా అభినందించిన లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రతికూల వాతావరణం మైనస్‌కు చేరువయ్యే ఉష్ణోగ్రతలు తక్కువ ఆక్సిజన్ 17,618 అడుగుల అత్యంత ఎత్తైన ప్రదేశం శరీరాన్ని పరీక్షించే చలి మానసిక స్థైర్యాన్ని సవాలు చేసే పరిస్థితులు.. వీటన్నింటినీ అధిగమిస్తూ తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ పిల్లి రాజు ఖర్దుంగ్ లా ఛాలెంజ్–2026 (72 కి.మీ.)ను సెప్టెంబర్ 11న విజయవంతంగా పూర్తి చేశారు.లడఖ్‌లోని ఖర్దుంగ్ లా పాస్ వద్ద నిర్వహించిన

మిగతా 2 లో...

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలి

**ప్రజలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు**



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రజలకు,పాలేరు నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి, విజయాలను అందించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ప్రజలంతా భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకోవాలని,పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని మంత్రి సూచించారు. గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

# నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు : ఎమ్మెల్యే రాగమయి

- **మట్టి విగ్రహాలనే వాడండి పర్యావరణాన్ని కాపాడండి ఎమ్మెల్యే**



**సత్తుపల్లి సెప్టెంబర్13(ప్రజా జ్యోతి)** వినాయక చవితి సందర్భంగా, ఆ విగ్నేశ్వరుడు దీవెనలు నియోజకవర్గ ప్రజలకు మెండుగా ఉండాలని, నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలను,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విఘ్నేశ్వరుని పూజలు, నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ, మట్టి విగ్రహాలను వాడి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని, ప్రతి ఒక్కరు

మిగతా 2 లో...

# ఎంపీ వద్దిరాజు వినాయక చవితి సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వినాయక చవితి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఏ శుభకార్యం మొదలుపెట్టినా ముందుగా గణపతిని పూజించడం మన సంప్రదాయం అని,తలపెట్టిన కార్యం నిర్విఘ్నంగా, విజయవంతంగా సాగాలంటే విఘ్న నాయకుడైన శ్రీగణేశుని అనుగ్రహం కావలసిందేనన్నారు.అందుకే దైవారాధనలో,పూజా కార్యక్రమాలలో ,సర్వ శుభకార్యాల ప్రారంభంలో తొలి పూజలందుకునే దైవం వినాయకుడేనని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు."గణపతిని వేదాలు కొలిచాయి.ఉపనిషత్తులుకీర్తించాయి.పురాణాలు ప్రస్తుతించాయి.బ్రహ్మజ్ఞానాన్ని, విష్ణు తత్వాన్ని,శివశక్తినీ తనలో ఇముడ్చుకున్న త్రిమూర్తి అంశంగా పూజిస్తారు"అని చెప్పారు.జైజై గణేశా.. జయమునివ్వు గణేశా! అంటూ దేశమంతటా,ప్రపంచం నలుమూలల ఉన్న హైంధవులు భక్తిప్రపత్తులతో గణనాథుడికి తొమ్మిది రోజుల పాటు పూజలు చేస్తారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గొప్ప దైవ భక్తులు అని,గణేష్ మండపాల ఏర్పాటుకు

మిగతా 2 లో...

# వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు రాష్ట్ర ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి శుభఫలితాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ పండుగను అందరూ భక్తి శ్రద్ధలతో,ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, సంప్రదాయాలను పాటిస్తూనే మట్టి గణపతి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షిద్దామని పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను నామ అభినందించారు. వినూత్నంగా కొందరు విత్తన గణపతి విగ్రహాలను ఉపయోగించడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. పర్యావరణహితంగా పండుగను నిర్వహించడం ద్వారా భావితరాలకు మంచి సందేశాన్ని అందించాలని కోరారు.వినాయకుడి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సకల విజయాలు సాధించేందుకు గణనాయకుడి కృప లభించాలని నామ కోరుకున్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి...)
మట్టి విగ్రహాలను వాడి,పర్యావరణాన్ని రక్షించుకోవాలని కోరారు. నిమజ్జనం రోజు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా నియమ నిబంధనలు పాటించి,ట్రాఫిక్ రూల్స్ అనుగుణంగా తొందరపడకుండా పోలీస్ సహకారంతోటి,నిమజ్జనం చేయించాలని, తొందరపడి నీటిలో దిగవద్దని సూచించారు. నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, ప్రతి ఇంట విగ్నేశ్వరుని ఆశీస్సులు అష్టైశ్వర్యాలు ఉండాలని, అభివృద్ధి చెందాలని నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంపీ వద్దిరాజు వినాయక చవితి శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి...)
అవసరమైన అనుమతులతో పాటు ఉచితంగా సదుపాయాలు కల్పించి, నిమజ్జనం,శోభాయాత్ర సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా పకడ్బంధీగా చర్యలు తీసుకునేవారని కొనియాడారు.భావితరాలకు సురక్షితమైన పర్యావరణం కోసం మనమందరం కంకణబద్ధులమై"ఎకో ఫ్రెండ్లీ" వినాయకుడిని (మట్టితో చేసిన గణపతి) పూజిద్దాం అని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు. విఘ్నేశ్వరుడి కృపా కటాక్షాలతో విఘ్నాలన్నీ కూడా తొలిగిపోయి ప్రజలందరికి సకల శుభాలు కలిగి ఆయురారోగ్యాలతో, విజయాలు చేకూరి,కొత్త వెలుగులు నిండాలని,ప్రశాంతతను ప్రసాదించాలని ఎంపీ వద్దిరాజు ప్రార్థిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

## ఆర్యవైశ్య భవన నిర్మాణ భూమి పూజ విజయవంతం

- ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులకు పసుమర్తి సీతాచందర్రావు కృతజ్ఞతలు



**కల్లూరు, సెప్టెంబర్ 13: ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరావది లక్ష్మీనారాయణ పిలుపుమేరకు హైదరాబాద్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ భవన సముదాయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ఖమ్మం పట్టణంతో పాటు జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఆర్యవైశ్య ప్రతినిధులు ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరావది లక్ష్మీనారాయణ పిలుపుమేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుంచి మండల పీఎస్టీలు జిల్లా కౌన్సిల్ సభ్యులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్యవైశ్య ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహా అధ్యక్షుడు వసుమర్తి సీతాచంద్రావు కృతజ్ఞతలు తెలిపారు. తాను కార్యక్రమానికి అందుబాటులో లేకపోయినప్పటికీ ఫోన్ సామాజిక మాధ్యమాలు పత్రికల ద్వారా చేసిన విజ్ఞప్తికి స్పందించి పెద్ద సంఖ్యలో హాజరైన ఆర్యవైశ్య ప్రతినిధులు ప్రముఖుల అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం జిల్లా ఆర్యవైశ్యుల ఐక్యతను చాటుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు జిల్లా కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు.

## గణనాథుడిని మట్టితో పూజిద్దాం ప్రకృతిని కాపాడుదాం

- గుడ్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోట పుల్లయ్య



**కల్లూరు, సెప్టెంబర్ 13 : ప్రజాజ్యోతి** వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని గుడ్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోట పుల్లయ్య కోరారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ఫైబర్ కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. విగ్రహాలకు వినియోగించే కొన్ని సింథటిక్ రంగంలో భార లోహాలు ఉండే అవకాశం ఉందని ఇవి నీటిలో కలవడం వల్ల జలచరాలతో పాటు ప్రజారోగ్యం పై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. నిమజ్జనం అనంతరం ప్లాస్టిక్ థర్మాకోల్ వంటి వ్యర్థాలు నీటి వనరులను కలుషితం చేస్తున్నాయని తెలిపారు. ప్రజలు సహజ మట్టితో తయారుచేసిన విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్లాస్టిక్ థర్మాకోల్ అలంకరణలను నివారించాలని సూచించారు అవసరమైన చోట కృత్రిమ నిమజ్జన గుంటలను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.

# 17,618 అడుగుల ఎత్తులో తెలంగాణ పోలీస్ పతాకం

(మొదటి పేజీ తరువాయి...)
ఈ ప్రతిష్ఠాత్మక అల్ట్రా రన్‌లో ప్రపంచ వ్యాప్తంగా ఎంపికైన 250 మంది రన్నర్లు పాల్గొనగా,అత్యంత కఠినమైన పరిస్థితులను తట్టుకుని చివరి దశకు సుమారు 110 మంది మాత్రమే చేరుకున్నారు.వారిలో పిల్లి రాజు కూడా విజయవంతంగా పరుగు పూర్తి చేసి తెలంగాణ పోలీస్‌కు గర్వకారణంగా నిలిచారు.

**పరుగు కాదు ఓ జీవన పరీక్ష**

ఖర్దుంగ్ లా ఛాలెంజ్ సాధారణ పరుగు కాదని.. ఇది శారీరక సామర్థ్యం, మానసిక దృఢత్వం, క్రమశిక్షణ, సంకల్పానికి పరీక్ష అని పిల్లి రాజు తెలిపారు.ఉదయం సుమారు 3 గంటల సమయంలో సున్నా డిగ్రీలకు చేరువైన ఉష్ణోగ్రతల్లో పరుగు ప్రారంభమవుతుందని, ఎత్తు పెరుగుతున్న కొద్దీ ఆక్సిజన్ లభ్యత తగ్గడంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, తల తిరగడం, కళ్లు మసకబారడం వంటి సమస్యలు ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని తెలిపారు.ఖర్దుంగ్ లా టాప్ వైపు వెళ్తున్న సమయంలో తీవ్రమైన చలి, మంచుగాలులు, తక్కువ ఆక్సిజన్‌ను ఎదుర్కొంటూ పరుగును కొనసాగించానని చెప్పారు. అనంతరం సౌత్ పోల్ వైపు సాగుతున్న సమయంలో విపరీతమైన చల్లటి గాలులతో పాటు మధ్యాహ్నం సమయంలో తీవ్ర ఎండ, ఉక్కపోతను కూడా ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. శరీరం ఆగిపోవాలని చెప్పిన ప్రతి క్షణంలో నా సంకల్పం నన్ను ముందుకు నడిపించింది. తెలంగాణ పోలీస్ పతాకాన్ని గుండెలపై పెట్టుకుని పరుగెత్తడం నాకు మరింత బలాన్నిచ్చింది" అని పిల్లి రాజు తెలిపారు.

**గవర్నర్ అభినందనలు ప్రత్యేక ప్రోత్సాహం**

ఖర్దుంగ్ లా ఛాలెంజ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ వినయ్ కుమార్ సక్సేనా పిల్లి రాజును ప్రత్యేకంగా అభినందించడం తనకు మరపురాని క్షణమని ఆయన తెలిపారు.దేశంలోని తెలంగాణ పోలీస్‌కు చెందిన ఓ కానిస్టేబుల్‌గా ఇంతటి అత్యంత కఠినమైన అంతర్జాతీయ స్థాయి రన్‌ను పూర్తి చేసినందుకు గవర్నర్ నుంచి వచ్చిన అభినందనలు తనకు మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను పెంచాయని పిల్లి రాజు అన్నారు.లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ వినయ్ కుమార్ సక్సేనా గారు ప్రత్యేకంగా అభినందించడం నా జీవితంలో ఎప్పటికీ మరచిపోలేని గౌరవం. ఆ అభినందనలు భవిష్యత్‌లో మరిన్ని సవాళ్లను స్వీకరించేందుకు నాకు గొప్ప ప్రేరణ అని పిల్లి రాజు పేర్కొన్నారు.

**అధికారుల ప్రోత్సాహం విజయానికి బలం**

దేశంలో ఎక్కడ లాంగ్ డిస్టెన్స్ రన్నింగ్ ఈవెంట్ జరిగినా తెలంగాణ పోలీస్ పతాకంతో పాల్గొనడం తనకు గర్వకారణమని పిల్లి రాజు అన్నారు. మారథాన్‌లపై తనకు మొదటి నుంచి అవగాహన కల్పించి, ప్రోత్సహించిన ఏసీపీ తిరుపతి రెడ్డి ప్రోత్సాహాన్ని ఎప్పటికీ మరువలేనని తెలిపారు.ప్రస్తుతం ఏసీపీ సాంబరాజు వద్ద విధులు నిర్వహిస్తున్నానని, ఆయన అనుమతి,సహకారంతో శిక్షణ కొనసాగించి ఖర్దుంగ్ లా ఛాలెంజ్‌కు సిద్ధమైనట్లు చెప్పారు.అలాగే మహబూబ్‌నగర్ జిల్లా ఫైర్ ఆఫీసర్ జి.వి. ప్రసాద్ కూడా ఈ రన్‌లో పాల్గొని తనకు ఎంతో ప్రోత్సాహం అందించారని తెలిపారు.

**ప్రతి అడుగులో తోటి రన్నర్ అండ**

తన ప్రతి రన్‌లోనూ తనకు అండగా నిలిచే బెంగళూరుకు చెందిన తోటి రన్నర్ అనిల్ గౌడ్ సహకారం ఎంతో ముఖ్యమని పిల్లి రాజు అన్నారు. ఇద్దరం కలిసి అనేక లాంగ్ డిస్టెన్స్ రన్నింగ్ ఈవెంట్లను విజయవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు.

**భార్య శుభరాణి సహకారం మరువలేనిది**

తన విజయాల్లో కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, ముఖ్యంగా భార్య శుభరాణి అందిస్తున్న సహకారం ఎంతో కీలకమని పిల్లి రాజు పేర్కొన్నారు.శిక్షణ సమయంలో అవసరమైన పోషకాహారం విషయంలో ఆమె ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు స్పాన్సర్‌గా కూడా సహకరిస్తున్నారని తెలిపారు.నా ప్రతి విజయానికి నా భార్య శుభరాణి వెన్నుదన్నుగా నిలిచారు. ఆమె ప్రోత్సాహం,పోషకాహారంపై శ్రద్ధ, ఆర్థిక సహకారం లేకుండా ఈ విజయాలను సాధించడం చాలా కష్టమని పిల్లి రాజు అన్నారు.

**యువతకు 'యాంటీ డ్రగ్స్' సందేశం**

దేశవ్యాప్తంగా నిర్వహించే పలు మారథాన్‌లకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ యువతలో ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచడంతో పాటు యాంటీ డ్రగ్స్ సందేశాన్ని పరుగుల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు పిల్లి రాజు తెలిపారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలు, పరుగుల వైపు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.రన్ ఫర్ హెల్త్ సే నో టు డ్రగ్స అనే సందేశంతో తన పరుగుల ప్రయాణాన్ని కొనసాగిస్తూ, తెలంగాణ పోలీస్‌కు గౌరవం తీసుకురావడంతో పాటు దేశ యువతకు స్ఫూర్తిగా నిలవడమే తన లక్ష్యమని పిల్లి రాజు తెలిపారు.

## అఖిలభారత పద్మశాలి,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గద్దె వెంకట రామయ్యకు సన్మానం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం పట్టణానికి చెందిన గద్దె వెంకటరామయ్య కు హైదరాబాదులోని నారాయణగూడ లో గల పద్మశాలి భవన్లో అఖిలభారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానం జరిగింది . తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్థపు మురళి చేతుల మీదుగా శాలువాతో ఈ చిరు సన్మానం, మెమెంటో అందుకోవడం జరిగింది . గద్దె వెంకట రామయ్య పద్మశాలి కులానికి చేసిన సేవలు గుర్తించి ఈ సన్మానం చేస్తున్నట్లు అఖిలభారత పద్మశాలి సంఘం,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సభ్యులు తెలియజేశారు . ఈ సందర్భంగా గద్దె వెంకటరామయ్య మాట్లాడుతూ కమర్తపు మురళి చేతుల మీదుగా ఈ సన్మానం జరగడం, మెమెంటో తీసుకోవడం ఆనందంగా ఉందని అదేవిధంగా ఈ సన్మానం చేసినందుకు,మెమెంటో అందించినందుకు అఖిల భారత పద్మశాలి సంఘం సభ్యులకు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సభ్యులకు కమర్తపు మురళి కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు .

## ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి

- సిపిఎం మధిర డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య

**బోనకల్, సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేయాలని సిపిఎం మధిర డివిజన్ నాయకులు పాపినేని రామనర్సయ్య అన్నారు. ఆదివారం బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం నందు కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ స్టడీ సర్కిల్ కు పాపినేని రామనర్సయ్య టీచర్గా వ్యవహరించారు. భారత దేశ ఆర్థిక సంక్షోభం–పరిష్కార మార్గాలు అనే పాఠం లోని రెండవ భాగాన్ని రామ నర్సయ్య బోధించారు. ఈ స్టడీ సర్కిల్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్ , మహిళా సంఘం మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత, డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె నాగుల్ పాషా, బొడ్డు మధు, మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, గుగులోతు నరేష్, కూచిపూడి మురళి, శాఖ కార్యదర్శిలు కుక్కల కోటేశ్వరరావు, మచ్చ గురవయ్య, రైతు సంఘం నాయకులు బిళ్ళ విశ్వనాథం, గద్దె రామారావు, ఏసుపోగు బాబు, పొన్నం ఉపేందర్ తదితరులు హాజరయ్యారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు డా. కోట రాంబాబు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మధిర మండలం ఇల్లెందులపాడు గ్రామ పరిధిలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన తాళ్లూరి వివాహ రిసెప్షన్ వేడుకకు ప్రముఖ వైద్యులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.తాళ్లూరి ఏకైక కుమార్తె విజయ కుమారి,బొగ్గవరపు చిన్ననాగేశ్వరరావు – అనిత దంపతుల ప్రథమ కుమారుడు పవన్ కళ్యాణ్ నూతన దంపతులకు డాక్టర్ కోట రాంబాబు పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డా.కోట రాంబాబు మాట్లాడుతూ దాంపత్య జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులు ఒకరికొకరు తోడునీడగా నిలుస్తూ, సంపూర్ణ ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు,అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడపాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.అనంతరం తాళ్లూరి, బొగ్గవరపు కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, తన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ వేడుకలో పలువురు స్థానిక ప్రముఖులు,గ్రామ నాయకులు,బంధుమిత్రులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పేదల సేవలో పువ్వాడ కుటుంబం

- 15 ఏళ్లుగా పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా అనేక సేవా కార్యక్రమాలు
- పువ్వాడ జన్మదిన వేడుకకు సేవా కార్యక్రమం దివ్యాంగులకు కృత్రిమ పాదాల వితరణ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
మానవతా సేవ, దాతృత్వం,సామాజిక బాధ్యతకు పెద్దపీట వేస్తూ ఖమ్మం జిల్లాలో పువ్వాడ కుటుంబం అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ నిరంతరం సేవా స్ఫూర్తిని కొనసాగిస్తోంది.పువ్వాడ ఫౌండేషన్ ను స్థాపించి,పేదలు,నిరుపేదలు, అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తూ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పేదలకు ఉచిత వైద్య సేవలు,అవసరమైన ఉచితంగా ఆపరేషన్లు, మందుల పంపిణీ,గర్భిణులకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించడం వంటి అనేక కార్యక్రమాలను చేపడుతూ పేదలకు పువ్వాడ కుటుంబం భరోసాగా నిలుస్తోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య సేవలు పొందలేని వారికి సైతం అండగా నిలిచి, మానవతా దృక్పథంతో సేవలను అందిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలోనూ పువ్వాడ కుటుంబం ప్రజలకు అండగా నిలిచింది. కరోనా బాధితులకు వైద్య సేవలు,మందులు, అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ ఆపద సమయంలో ప్రజలకు తోడుగా నిలిచారు.అదేవిధంగా మమతా ఆసుపత్రి ద్వారా వైద్య సేవలను విస్తృతంగా అందిస్తూ, అనేక మంది పేదలు, నిరుపేదలకు అవసరమైన వైద్యపరమైన సహాయాన్ని అందిస్తున్నారు.వైద్య రంగంలో సేవలతో పాటు సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తూ పువ్వాడ కుటుంబం దాతృత్వాన్ని చాటుకుంటోంది.ఆపదలో ఉన్న పేదలకు చేయూతనివ్వడం,పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం, అవసరం అయితే ఆపరేషన్లు, మందులు అందించడం, దివ్యాంగులకు అండగా నిలవడం వంటి కార్యక్రమాల ద్వారా మానవ సేవే మాధవ సేవ అనే భావనను ఆచరణలో చూపిస్తూ పువ్వాడ కుటుంబం తన సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది.

**జన్మదిన వేడుకలకు సేవా కార్యక్రమం....**

ఈ నేపథ్యంలో మమతా వైద్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు,భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు 88వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.88 మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదాలను పంపిణీ చేయనున్నారు. దివ్యాంగులకు ఆత్మవిశ్వాసాన్ని కల్పించి, వారు మరింత స్వావలంబనతో ముందుకు సాగేందుకు తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.జన్మదిన వేడుకలకు సేవా కార్యక్రమమే అర్థం అనే సందేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పువ్వాడ కుటుంబం సేవా స్ఫూర్తికి ప్రతీకగా నిలవనుంది.ఈ జన్మదిన వేడుక సేవా కార్యక్రమాన్ని గత 15 సంవత్సరాలుగా పువ్వాడ 75వ పుట్టినరోజు నాటి నుంచి ప్రతి ఏడాది నిర్వహిస్తూ సేవాభావంతో ముందుకు సాగుతున్నారు.ఖమ్మం నగరంలోని రోటరీ క్లబ్ వద్ద సెప్టెంబర్ 13వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు దివ్యాంగులకు కృత్రిమ పాదాలను పంపిణీ కార్యక్రమాన్ని చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,పువ్వాడ కుటుంబ సభ్యులు, నాయకులు,ప్రజాప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొననున్నారు.

# చేపలు ఉన్న చెరువులో వినాయక నిమజ్జనం చేస్తే నష్టపరిహారం చెల్లించాలి

- లేదంటే నిమజ్జనం అడ్డుకుంటాం
- ద్వంసలాపూరం పెద్ద చెరువు మత్స్యకారులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** చేపల పెంపకం జరుగుతున్న ద్వంసలాపూరం పెద్ద చెరువులో మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించకుండా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయవద్దని కొత్తగూడెం మత్స్యకారుల సోసైటీ సభ్యులు పగడాల మల్లేష్ అధ్యక్షులు ముద్రబోయిన అప్పారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిమజ్జనం వల్ల చేపలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని, తమ జీవనోపాధి దెబ్బతింటుందని చెరువులో చెపల పెంపకానికి ప్రభుత్వాని పన్ను చెల్లిస్తున్నామని చెరుపై ఆదారాపడి సుమారు 80 కుటుంబాల వారు జీవిస్తున్నారని చెరువులో చెపల పెంపకానికి సభ్యులు ఒక్కొక్కరు లక్ష పైన అప్పులు తెచ్చి సుమారు కోటి రూపాయలు ఖర్చు చేసామని, గతంలో ఖమ్మం నగరంలోని కలుషిత నీరు చెరువులోకి రావడంతో టన్నుల కొద్దీ చేపలు చనిపోవడం జరిగిందని గత మూడు సంవత్సరాలుగా చేపలు పట్టెందుకు వీలులేకుండా మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు చెరువంతా గుర్రపుడెక్కతో నిండిపోయిందని మత్స్యకారులు తలపట్టుకుంటుంటే ఇప్పుడు వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు చెరువులో నిమజ్జనం చేస్తే విగ్రహిల వల్ల చెరువులో నీళ్ళు విషపూరితమై చేపలన్నీ మృత్యువాత పడతాయని మత్స్యకారుల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాకధం ఏర్పడుతుందని అదేవిధంగా విగ్రహాలలో ఉండే ఇనుప సువ్వలు మత్స్యకారులకు కుచ్చుకొనె ప్రమాదం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పంట పోలాలకు మూగజీవాలకు నిమజ్జనం వలన ప్రమాదమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చెరువు పరిసర ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు వాడే గ్రౌండ్ వాటర్ విషపూరితమయ్యే ప్రమాదం లేకపోలేదని అన్నారు. ప్రభుత్వం వినాయక నిమజ్జనం ద్వంసలాపూరం పెద్ద చెరువు కాకుండా వేరే ప్రాంతానికి మార్చాలని డిమాండ్ చేశారు. చేపలు ఉన్న చెరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాల్సి వస్తే, ముందుగా మత్స్యకారులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారం చెల్లించకుండా చెరువులో నిమజ్జనం చేపడితే తాము నిమజ్జనాన్ని అడ్డుకుంటామని ద్వంసలాపూరం మత్స్యకారుల కొత్తగూడెం సోసైటీ సభ్యులు హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యపై వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ నిమజ్జన ప్రాంతాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు.తమ జీవనోపాధికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు పగడాల శ్రీను, కార్యదర్శి పోతురాజు వెంకటేశ్వర్లు, సభ్యులు నాగటి శేషయ్య, మాకనబోయిన నాగేశ్వరరావు, రాంబాబు, చాగంటి శ్రీను, దుగ్యాల వెంకన్న, గొడుగు రాము, నాగటి వెంకన్న, పగడాల వెంకటేశ్వర్లు, లింగనబోయిన బాబు, నాగటి హనుమంతరావు, సలెంద్ర గోపి,మాకనబోయిన పార్వతి, దంతాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.లకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని, తమ జీవనోపాధి దెబ్బతింటుందని చెరువులో చెపల పెంపకానికి ప్రభుత్వాని పన్ను చెల్లిస్తున్నామని చెరుపై ఆదారాపడి సుమారు 80 కుటుంబాల జీవిస్తున్నారని చెరువులో చెపల పెంపకానికి సభ్యులు ఒక్కొక్కరు లక్ష పైన అప్పులు తెచ్చి సుమారు కోటి రూపాయలు ఖర్చు చేసామని, గతంలో ఖమ్మం నగరంలోని కలుషిత నీరు చెరువులోకి రావడంతో టన్నుల కొద్దీ చేపలు చనిపోవడం జరిగిందని గత మూడు సంవత్సరాలుగా చేపలు పట్టెందుకు వీలులేకుండా మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు చెరువంతా గుర్రపుడెక్కతో నిండిపోయిందని మత్స్యకారులు తలపట్టుకుంటుంటే ఇప్పుడు వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు చెరువులో నిమజ్జనం చేస్తే విగ్రహిల వల్ల చెరువులో నీళ్ళు విషపూరితమై చేపలన్నీ మృత్యువాత పడతాయని మత్స్యకారుల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాకధం ఏర్పడుతుందని అదేవిధంగా విగ్రహాలలో ఉండే ఇనుప సువ్వలు మత్స్యకారులకు కుచ్చుకొనె ప్రమాదం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు.పంట పోలాలకు మూగజీవాలకు నిమజ్జనం వలన ప్రమాదమేనని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా చెరువు పరిసర ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు వాడే గ్రౌండ్ వాటర్ విషపూరితమయ్యే ప్రమాదం లేకపోలేదని అన్నారు. ప్రభుత్వం వినాయక నిమజ్జనం ద్వంసలాపూరం పెద్ద చెరువు కాకుండా వేరే ప్రాంతానికి మార్చాలని డిమాండ్ చేశారు.చేపలు ఉన్న చెరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాల్సి వస్తే,ముందుగా మత్స్యకారులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.నష్టపరిహారం చెల్లించకుండా చెరువులో నిమజ్జనం చేపడితే తాము నిమజ్జనాన్ని అడ్డుకుంటామని ద్వంసలాపూరం మత్స్యకారుల కొత్తగూడెం సోసైటీ సభ్యులు హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు ఈ సమస్యపై వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ నిమజ్జన ప్రాంతాలను ఏర్పాటు చేయాలని కోరారు.తమ జీవనోపాధికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు పగడాల శ్రీను,కార్యదర్శి పోతురాజు వెంకటేశ్వర్లు, సభ్యులు నాగటి శేషయ్య, మాకనబోయిన నాగేశ్వరరావు,రాంబాబు, చాగంటి శ్రీను,దుగ్యాల వెంకన్న, గొడుగు రాము,నాగటి వెంకన్న, పగడాల వెంకటేశ్వర్లు,లింగనబోయిన బాబు,నాగటి హనుమంతరావు, సలెంద్ర గోపి,మాకనబోయిన పార్వతి,దంతాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణా న్యాచురల్స్ ప్రారంభోత్సవం

- నాణ్యమైన సహజ ఉత్పత్తులు అందుబాటులోకి!



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజలకు స్వచ్ఛమైన,ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను అందించే లక్ష్యంతో 'ప్రాణా న్యాచురల్స్' తన నూతన స్టోర్‌ను ఆదివారం ఉదయం 10:30 గంటలకు ఘనంగా ప్రారంభించారు.మంచి ఆహారం ప్రకాశవంతమైన భవిష్యత్తు అనే నినాదంతో ముందుకు వస్తున్న ఈ సంస్థ, పూర్తి సహజసిద్ధమైన, రసాయనాలు లేని ఉత్పత్తులను వినియోగదారులకు అందించనున్నట్లు నిర్వాహకులు ఉప్పగండ్ల నవీన్, కోలేటి ప్రవీణ్ తెలిపారు.లభించే ఉత్పత్తుల వివరాలుఅన్ని రకాల గానుగ నూనెలు,తృణధాన్యాలుడ్రై ఫ్రూట్స్,స్వచ్ఛమైన సుగంధ ద్రవ్యాలు,మసాలాలు సాంప్రదాయ ఊరగాయలు ఇంట్లో తయారు చేసిన పిండి వంటలు.

**ప్రత్యేకతలు:** 100% సహజసిద్ధమైనవి మరియు ఎలాంటి ప్రిజర్వేటివ్స్ (రసాయనాలు) కలపనివి.రైతులకు మద్దతుగా,సాంప్రదాయ పద్ధతుల్లో తయారైన ఆరోగ్యకరమైన ఉత్పత్తులు.ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే వారందరూ మా "ప్రాణా నేచురల్స్" కి విచ్చేసి మా ఉత్పత్తులని విక్రయించి మీ నిర్ణయం తెలియజేయాలని నిర్వాహకులు కోరారు."ఆరోగ్యమే మహాభాగ్యం"

**మా అడ్రస్** బైపాస్ రోడ్డు వజ్రా టీవీఎస్ షోరూం పక్కన రాపర్తి నగర్ ఖమ్మం.

# రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వాలి

- సిపిఎంఎల్ మాస్ లైన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** కొనిజర్ల మండలం గుబ్బగుర్తి సబ్ స్టేషన్ ఎదుట సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వాలని.కరెంటు సరఫరా గంటకు కోత పెట్టడం వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వలన వర్షభావ పరిస్థితులు ఏర్పడి పంటలు ఎండిపోతున్నాయని. బోర్ల ద్వారా పంటలు పండించడానికి కరెంట్ లేకపోవటం వలన పంటలు ఎండిపోతున్నాయని వారన్నారు కరెంటు లేకపోవటం వలన దోమల కాటు వేసి ప్రజలకు మలేరియా టైఫాయిడ్ సోకి హాస్పటల్లో చేరుతున్నారని గాలి లేక ప్రజలకు శరీరం ఏ ప్రైవేట్ అయిన మంటలు పండుతున్నాయని డి హైడ్రేషన్ కు గుర్రై వాంతులు విరోచనాలు హాస్పిటల్లో వైద్యం కోసం కిక్కిరిస్తున్నారని వారన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కరెంటు కోతలు లేకుండా ప్రజలకు అందించాలని. రైతులకు 24 గంటల కరెంటు అందించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి ఎస్కె లాల్మియా అఖిలభారత ఐక్య రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి పాశం అప్పారావు నాయకులు గోగుల సోములు రాపోలు కృష్ణ గండికోట లక్ష్మణ్ గుగులోతు శివ. మేడికొండలరావు కంకణాల పెద్ద వెంకటి గండికోట బాబు గోగుల వెంకన్న ఎత్తరా రమేష్ రాపోలు శీను వంశీ శ్రీరామ్ ఉపేందర్ గణేష్‌రాప్స ఆలకుంట శ్రీను సురేషు భుక్యాచిన్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ వర్సిటీ ప్రవేశ గడువు పొడిగింపు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నగరంలోని ఎస్.ఆర్ అండ్ బి.జి.ఎన్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్టడీ సెంటర్ నందు యూజీ, పీజీ, డిప్లొమా మరియు సర్టిఫికేట్ కోర్సులకు సంబంధించిన ప్రవేశాల ప్రక్రియను సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని ప్రాంతీయ సమన్వయ కేంద్రం కో–ఆర్డినేటర్ డాక్టర్ జీ.వీరన్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ జాకిర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.2026–27 విద్యా సంవత్సరానికి గాను నూతనంగా ఎం.ఎస్సీ.కెమిస్ట్రీ,బోటనీ,జువాలజీ, ఎన్విరాన్మెంటల్ సైన్స్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయని,జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదేవిధంగా, డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం మరియు పీజీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ ట్యూషన్ ఫీజులను సకాలంలో చెల్లించాలని సూచించారు.మరిన్ని వివరాలకు కళాశాలలోని అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్టడీ సెంటర్ యందు ఉదయం 11 గంట నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సంప్రదించగలరు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా డాక్టర్ లోకేష్ యాదవ్‌కు అవకాశం కల్పించాలి

- **యువత, యాదవ సంఘాలు, బలహీన వర్గాల నుంచి డిమాండ్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన డాక్టర్ లోకేష్ యాదవ్ అంచెలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు చేపడుతున్నారని యువత, యాదవ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా పనిచేస్తూ వైరా,మధిర నియోజకవర్గాల ఇన్‌చార్జిగా, మహబూబ్‌నగర్,నారాయణపేట జిల్లాల ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు.రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ లోకేష్ యాదవ్‌కు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని యువత,యాదవ సంఘాలు,బలహీన వర్గాలు కోరుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ, ప్రజా సమస్యలపై స్పందించే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు.పేదలు,బలహీన వర్గాలు,యువత సమస్యలపై స్పందిస్తూ వారికి అండగా నిలుస్తున్న లోకేష్ యాదవ్ రాజకీయాల్లో నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తున్నారని నాయకులు అన్నారు.ఒకే పార్టీ ఒకే జెండ అనే సిద్ధాంతంతో పార్టీ కోసం పనిచేస్తూ,కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు.అనర్గళంగా మాట్లాడే సామర్థ్యం, విద్యావంతమైన నేపథ్యం, విషయ పరిజ్ఞానం కలిగిన నాయకుడిగా లోకేష్ యాదవ్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.తనకు సాధ్యమైనంత మేరకు ఇతరులకు సహాయం చేస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు.ప్రజలు, కార్యకర్తలు ఫోన్ చేసినప్పుడు అందుబాటులో ఉండి స్పందించే నాయకత్వం ఆయనలో ఉందని, పదవుల కంటే ప్రజలకు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని యాదవ సంఘాల నాయకులు అన్నారు. అహంకార రాజకీయాలకు దూరంగా పేదలు, బలహీన వర్గాలు, యువత పక్షాన నిలిచే నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.డాక్టర్ లోకేష్ యాదవ్‌ను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించి గెలిపిస్తే పార్టీలకు అతీతంగా విద్యావంతులు,నిరుద్యోగులు, యువత సమస్యలపై మరింత సమర్థవంతంగా పోరాడే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. బీసీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించే దిశగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం డాక్టర్ లోకేష్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని పరిగణనలోకి తీసుకుని ఎమ్మెల్సీ టికెట్ ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో విద్యుత్ కోతలను నివారించాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జిల్లాలో విద్యుత్ కోతలను నివారించి, ఎలాంటి అంతరాయాలు లేకుండా పంటచేలకు నిరంతరం విద్యుత్తు సరఫరా చేయాలనీ,గృహాలకు కూడా కరెంటు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 13,14 తేదీలలో ఆది,సోమవారాలలో,జిల్లాలో విద్యుత్ సబ్స్టేషన్ల ముందు ధర్నా కార్యక్రమాలు చేయాలని సిపిఐఎం ఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సి వై పుల్లయ్య పిలుపునిచ్చా. సెప్టెంబర్ 12న శనివారం రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా నాయకులు జి రామయ్య అధ్యక్షతన నిర్వహించారు.కరెంటు సరఫరా గంట గంటకు కోత పెట్టడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు ఏర్పడి పంటలు ఎండిపోతున్నాయని వారుఆవేదన వ్యక్తం చేశారు.బోర్ల ద్వారా పంటలు పండించడానికి కరెంటు లేకపోవడం వలన పంటలు ఎండిపోతున్నాయని వారన్నారు. కరెంటు లేకపోవడం వలన దోమలు కాటు వేసి,ప్రజలకు మలేరియా,టైఫాయిడ్ సోకి హాస్పిటల్ లో చేరుతున్నారని,గాలి లేక ప్రజలకు శరీరం విపరీతమైన మంటలు మండుతున్నాయని,డి హైడ్రేషన్కు గురై వాంతులు,విరేచనాలు అవుతూ హాస్పటల్లో వైద్యం కోసం కిక్కిరిసిపోతున్నారని వారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కరెంట్ కోతలు లేకుండా ప్రజలకు అందించాలని, రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వ హాస్పిటల్స్ లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని,సరిపడ మందులను అందుబాటులో ఉంచాలని, గుండెజబ్బులు, ఆపరేషన్లు చేసి, రోగులను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య నిర్వహణ,త్రాగునీరు, విద్యుత్ వసతులు మెరుగు పరచాలని ఆయన డిమాండ్ చేశారు.రైతులు యూరియా కొనుగోలు చేయడానికి ఆన్లైన్ యాప్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టి తిప్పలు పెడుతుందని, అవగాహన లేని రైతులకు యాప్ లేకుండా యూరియా సప్లై చేయాలని ఆయన కోరారు. ప్రైవేటు విద్యారంగం వలన విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజుల భారాన్ని మోయలేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం పేదలకు విద్యను అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రైవేటు విద్యాసంస్థల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజుల పైన ప్రభుత్వా నియంత్రణ ఉండాలని కోరారు.ప్రభుత్వ బడులను బలోపేతం చేసి ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య అందించి విద్యార్థులను ప్రయోజకులను చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువల ద్వారా పాలేరు నియోజకవర్గానికి నీళ్లు అందించుటకు కాలువల మరమ్మత్తుని చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.సీతారామ ప్రాజెక్టు ద్వారా వర్షాభావ పరిస్థితుల వలన వేసిన పంటలు ఎండిపోతున్న రైతాంగానికి నీళ్లు అందించే ఆదుకోవాలని, పంటలు ఎండిపోయిన రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన 420 వాగ్దానాలలో ఏ ఒక్కటి ప్రజలకు న్యాయం జరగటం లేదని, సరిపడా బడ్జెట్ కేటాయించకుండా, అర్హులకు వాటిని వర్తింపచేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటల కారడే చేస్తూ మూడు సంవత్సరాలు వెయ్యి రోజుల పరిపాలన గొప్పగా చెప్పుకోవటం సరికాదని ఆయన అన్నారు. ముఖ్యంగా పేదలు నివసించడానికి ఇచ్చిన హామీ ఇందిరమ్మ ఇండ్ల పథకం రెండో విడత ఇంత వరకు ఇండ్లను మంజూరు చేయకపోవడం వలన పేదలు ఇల్లు నిర్మాణం చేసుకునే కళ నెరవేరడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వ ఆర్.బి.ఐ గుర్తింపు పొందిన ప్రైవేటు బ్యాంకుల ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలియజేస్తున్నామని ప్రభుత్వం వారి డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని ఆయన కోరారు. ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు రీఎంబర్స్మెంట్ను వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతే యాప్ లో రైతులకు జరిగిన అన్యాయాలు పరిష్కారాలు కాకపోగా ప్రభుత్వ రెవెన్యూ కార్యాలయం చుట్టూ రైతాంగాన్ని తిప్పుకుంటూ ఇబ్బందులు కాల్ చేస్తున్నారని తక్షణమే భూభారతిలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 22 ఏ జీవో ద్వారాగా రైతుల భూములను నిషేధిత జాబితాలో పెట్టి ఇబ్బందులు పాలు చేయడం సరికాదని తక్షణమే 22ఎ జీవో ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగుర్రం అచ్చయ్య,ఆవుల వెంకటేశ్వర్లు,ఆవుల అశోక్, బందెల వెంకయ్య ఆర్ శివ లింగం,మలీదు నాగేశ్వరరావు,కమ్మ కోమటి నాగేశ్వరరావు,కె శ్రీనివాస్,సి హెచ్ శిరోమణి, జి లలిత,ఎస్ కె లాల్ మియా,టీ ఝాన్సీ, పి శోభ, గంటా శ్రీనివాసరావు, బి లాజర్, ఎన్ అజాద్ తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి ఏరియాలో క్రీడా పోటీలు నిర్వహించాలి

- **కార్పొరేట్ జిఎం ను కలిసిన ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు**



**సత్తుపల్లి సెప్టెంబర్13(ప్రజా జ్యోతి)**సత్తుపల్లి ఏరియా నూతనంగా ఆవిర్భవించిన నేపథ్యంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా పోటీలను ఇకపై సత్తుపల్లి ఏరియాలోనే నిర్వహించాలని ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు కోరారు.మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డాక్టర్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ ఆధ్వర్యంలో కోటేశ్వరరావు కార్పొరేట్ జీఎం పర్సనల్, వెల్ఫేర్, సీఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ కే. అజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు.ఈ సందర్భంగా సత్తుపల్లి ప్రాంతంలో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని కోటేశ్వరరావు తెలిపారు. వారికి తమ ప్రాంతంలోనే క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.ప్రస్తుతం కొత్తగూడెంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలకు సత్తుపల్లి నుంచి క్రీడాకారులు రావడానికి దూరం, ప్రయాణ ఇబ్బందులు ఎదురవుతున్నాయని జీఎం దృష్టికి తీసుకెళ్లారు.ఏరియాలోనే క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా స్థానిక క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు లభించడంతో పాటు, వారి ప్రతిభను వెలికితీసేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.ఈ అంశంపై కార్పొరేట్ జీఎం కే. అజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. వచ్చే సంవత్సరం నుంచి సత్తుపల్లి ఏరియాకు సంబంధించిన క్రీడా పోటీలను సత్తుపల్లి ఏరియాలోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అందుకు అనుగుణంగా సత్తుపల్లి ఏరియాలో క్రీడా మైదానం, ఇండోర్ స్టేడియం తదితర మౌలిక సదుపాయాలను సిద్ధం చేసుకునేలా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, జేవియర్ ఫిట్ సెక్రటరీ సీతారామరాజు, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలను వాడండి... పర్యావరణాన్ని కాపాడండి ఆర్టీసీ డి.ఎం

- **మాధురి మధు సేవలు అమూల్యమైనవి డి.యం లక్ష్మీ నారాయణ**

**సత్తుపల్లి సెప్టెంబర్13(ప్రజా జ్యోతి)** పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ లక్ష్యంగా గత తొమ్మిదేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని మాధురి మధు తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం సత్తుపల్లిలో 2,000 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని సత్తుపల్లి ఆర్టీసీ డీ.ఎం లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి విగ్రహాల వినియోగం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని, ప్రజలు రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ఉపయోగించాలని సూచించారు.గత తొమ్మిదేళ్లుగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ,మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న మాధురి మధును పలువురు అభినందించారు. నవరాత్రులు గణేష్ ని భక్తిశ్రద్ధలతో పూజించి,నిమజ్జనం రోజు జాగ్రత్తలు పాటించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, తొందరపడి నీటిలో దిగవద్దని, జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు అందజేశారు. ఈ విధంగా మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం అభినందనీయమని, ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానికులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజు వినాయక చవితి సందర్భంగా భక్తులకు"ఎకో ఫ్రెండ్లీ"విగ్రహాలు అందజేత

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వినాయక చతుర్థి సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ "ఎకో ఫ్రెండ్లీ"విగ్రహాలను అందజేశారు.ఎంపీ రవిచంద్ర పర్యావరణ పరిరక్షణను ఆకాంక్షిస్తూ గణనాథుని మట్టి విగ్రహాలను ప్రత్యేకంగా తయారు చేయించి పూజకు అవసరమైన వస్తువులతో పాటు ఖమ్మం, కొత్తగూడెంలలో భక్తులకు ఉచితంగా పంచిపెట్టారు.విగ్రహంతో పాటుగా విఘ్నేశ్వరుడిని పూజించే సందర్భంగా అవసరమయ్యే పత్రి,జంధ్యం,వస్త్రం,పసుపు,కుంకుమ,చక్కెర, నెయ్యి,కొబ్బరికుడుకలు పోక చెక్కలు,అగ్గి పెట్టె,అగర్ బత్తీలు,హారతి కర్పూరం,కంకణాలు, అక్షింతలు తదితర వస్తువులను అట్టపెట్టెలో భద్రపర్చి భక్తులకు అందజేశారు.అట్టపెట్టెలపై తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు,ఎంపీ వద్దిరాజు ఫోటోలను ముద్రించడం జరిగింది.ఈవిధంగా ప్రత్యేకంగా చేయించిన విగ్రహాలను పూజా సామాగ్రితో పాటు ఖమ్మం బురహాన్ పురంలోని ఎంపీ రవిచంద్ర క్యాంప్ కార్యాలయంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ పలువురు భక్తులకు అందజేశారు.అలాగే, కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ,త్రీ టౌన్ సీఐ కరుణాకర్ తదితర పోలీస్ సిబ్బందికి మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, బీఆర్ఎస్ నాయకుడు భీమా శ్రీధర్,గాజుల రాజం బస్తీలో మాజీ కౌన్సిలర్ బండారు రుక్మేందర్,పలుచోట్ల భక్తులకు బీఆర్ఎస్ నాయకులు విగ్రహాలను పంపిణీ చేశారు.



# కరెంట్ కోతలపై రైతుల కన్నెర్ర!

- బచ్చోడు సబ్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా
- పంటలకు నీరందక ఇబ్బందులు.. తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని డిమాండ్
- కోతలు కొనసాగితే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక



**తిరుమలాయపాలెం,ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 13**

పంట పొలాలకు నీరందించాల్సిన కీలక సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొంటూ బచ్చోడు గ్రామం లో నిరసన వ్యక్తమైంది. వ్యవసాయానికి అవసరమైన సమయంలో కరెంట్ అందక బోర్లు, మోటార్లు పనిచేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బచ్చోడు గ్రామ సబ్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు.బచ్చోడు సబ్‌స్టేషన్ పరిధిలోని బచ్చోడు, బచ్చోడు తండా, రాజారం, జూపెడ, పైనంపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో కోతలు ఏర్పడుతున్నాయని రైతులు ఆరోపించారు. వరి తదితర పంటలు ఎదుగుతున్న దశలో పొలాలకు క్రమం తప్పకుండా నీరు అందించాల్సి ఉందని, అయితే విద్యుత్ అంతరాయాలతో సాగునీటి మోటార్లు సకాలంలో పనిచేయడం లేదని తెలిపారు.గతంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన బీఆర్ఎస్ ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రైతులకు విద్యుత్ విషయంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, పంటలకు అత్యవసరమైన సమయంలో కోతలను నియంత్రించడంలో విఫలమైందని ఆరోపించారు.ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, మందులు, సాగునీటి కోసం రైతులు పెట్టుబడులు పెట్టారని తెలిపారు. విద్యుత్ సక్రమంగా అందకపోతే పంటలపై ప్రతికూల ప్రభావం పడటమే కాకుండా పెట్టుబడులు నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

**సమస్య పరిష్కారం కాకుంటే ఉద్యమం....**

బచ్చోడు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ కోతలను తక్షణమే నివారించి అన్ని గ్రామాలకు సక్రమంగా సరఫరా చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి రైతుల సమస్యను పరిష్కరించాలని కోరారు. కరెంట్ కోతలు కొనసాగితే రైతులను సమీకరించి ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నాలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, గ్రామశాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, జక్కుల యాదగిరి, సీనియర్ నాయకులు కొండలు, స్టాలిన్ రెడ్డి, రమణారావు, మట్టె ఉపేందర్, రాజు, సామ వెంకట రెడ్డి, భిక్షంరెడ్డి, సురేందర్ రెడ్డి, బాణాల బసవారెడ్డి, ఐలయ్య, నాగరాజు, నాగిరెడ్డి, బుచ్చాలు, రవి, శ్రీకాంత్, లింగరాజు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతితో పర్యావరణ పరిరక్షణ కాటేపల్లి

- ఖమ్మం ఎంపీ సహాయంతో100 మందిఆటో డ్రైవర్లకు ఖాకి చొక్కాల పంపిణీ



**కల్లూరు, సెప్టెంబర్ 13: ప్రజా జ్యోతి** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను ఆర్యవైశ్య నాయకులు కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఆదివారం వినాయక భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. రసాయనాలతో తయారుచేసిన విగ్రహాల వాడకం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని అందులో భాగంగా పర్యావరణ కలుస్తాన్ని తగ్గించేందుకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి సహకారంతో 100 మంది ఆటో డ్రైవర్లకు ఖాకి చొక్కాలు పంపిణీ చేశారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మండల ప్రజలకు ఉప ముఖ్యమంత్రి భట్టి మంత్రి పొంగులేటి, తుమ్మల, ఎంపీ రఘురామిరెడ్డి ,ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఇరిగేషన్ శాఖ చైర్మన్ మువ్వా విజయబాబు తరపున వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ పుల్లారావు మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, పెద్దబోయిన శ్రీనివాసరావు, యాస శ్రీకాంత్ కె వీరాస్వామి, వేము దినాకర్, తోట సుబ్బారావు,గిద్దె నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

## మున్నూరు కాపు సంఘం సభ్యత్వం నమోదుకు వెబ్సైట్ ఆవిష్కరణ

- కార్పొరేషన్ కు వెయ్యి కోట్లు కేటాయించాలి
- మున్నూరు కాపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ మున్నూరు కాపు సంఘం ( పటేల్స్) సభ్యత్వాన్ని తీసుకోవాలని, తద్వారా జనాభా ఎంత ఉందో తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) వ్యవస్థాపక అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ పేర్కొన్నారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో తమ కుల జనాభా మొదటి స్థానం నుండి 5వ స్థానానికి పడిపోయిందని , తమ జనాభాను చూపించడం లేదని అన్నారు. దీనివలన రాజకీయంగా వెనుకబడిపోయామని ఉద్యోగ ఉపాధి అవకాశాలు తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వస్తే తమకు న్యాయం జరుగుతుందని భావించామని, కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నేటి ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సంఘం వెబ్సైట్ ద్వారా సభ్యత్వం తీసుకోవాలని కోరారు.. మున్నూరు కాపులలో 8 కులాలను చేర్చాలని కొంతమంది ప్రయత్నిస్తే దానిని అడ్డుకున్నామన్నారు. ఒక్కరు ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోకపోతే తమ కుల జనాభా ఐదు నుండి 10వ స్థానానికి పడిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఈ వెబ్సైట్ ద్వారా తాము తిరస్కరించిన ఎనిమిది కులాల వారు సభ్యత్వం తీసుకుంటే గ్రామ, మండల కమిటీల ద్వారా విచారణ జరిపించి అవసరమైతే తీసివేస్తామన్నారు ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి ప్రకటించిందే తప్ప నిధులు ఇవ్వలేదన్నారు.ఇప్పటికైనా కార్పొరేషన్ కు 1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం వెబ్సైట్ను ఆవిష్కరించారు.మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, మున్నూరు కాపు సంఘం నాయకులు రాపర్తి శరత్,మాటేటి రవికుమార్ పాల్గొన్నారు.




## మట్టి గణపతులకే జై కొడదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

- మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వేముల శ్రీనివాస్



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణను ప్రధాన ద్యేయంగా భావిస్తూ కూసుమంచి మండల ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్, ఆధ్వర్యంలో వినూత్న సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. మట్టి వినాయక ప్రతిమలకు ప్రాధాన్యతనిస్తూ వినాయక చవితి జరుపుకోవాలని పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని కూసుమంచి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వేముల శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలో ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమల ఉచిత కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం వారు ఘనంగా చేపట్టారు. ఈ విధంగా ఏర్పాటు చేసిన శిబిరానికి ప్రజలు,భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సాహంగా మట్టి ప్రతిమలను స్వీకరించారు.ఈ సందర్భంగా 400మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో అధ్యక్షులు వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో ప్రతిమలను తయారు చేయటం, వాటికి రసాయనాలు కలిగిన రంగులు పూయడం వాటిని నిమజ్జనం చేయటం వల్ల పర్యావరణ సమతౌల్యం దెబ్బతింటుందన్నారు. నీరు కలుషితం చెంది నీటిలో నివసించే ప్రాణులు చనిపోతున్నాయని పశువులు,మనుషులు, వివిధ రకాల ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారన్నారు. పిఓపి విగ్రహాలను సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టామని వారు తెలిపారు. పర్యావరణాన్ని కాపాడే దిశగా వాసవి క్లబ్ చేస్తున్న కృషిని, వారి సామాజిక స్పృహను మండల ప్రజలు ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వేముల శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు పూర్ణచందర్రావు, కార్యదర్శి ఓలేటి కోటేశ్వరరావు, కోశాధికారి దేవరశెట్టి నరసింహారావు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన ఉపాధ్యక్షులు కొత్తూరు కిషోర్,జోన్ చైర్మన్ నెకిరికంటి జనార్దన్, కార్యదర్శి కొంకిమళ్ళ రాజశేఖర్,కోశాధికారి గుడిపాటి రాంమూర్తి,అర్వపల్లి రామకృష్ణ,గరిణె. నాగేశ్వరరావు, మండల ఆర్యవైశ్య సంఘం పెద్దలు, సభ్యులు తదితరులు, పాల్గొన్నారు.

## సాయి నగర్‌లో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ చేసిన జంగా గురునాథరెడ్డి



**మధిర ప్రజా జ్యోతి** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మధిర పట్టణంలోని సాయి నగర్ కాలనీలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత జంగా గురునాథరెడ్డి ఆధ్వర్యంలో, రుద్రపోగు శ్రీను సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రంగరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా రంగరావు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను వినియోగించడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చని తెలిపారు. ప్రజలు పర్యావరణ హితమైన గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు.జంగా గురునాథరెడ్డి మాట్లాడుతూ, ప్రజలు మరియు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ చేపట్టినట్లు గురునాథరెడ్డి తెలిపారు పిఆర్టియు మధిర మండల శాఖ మరియు సాయి నగర్ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు డి. వెంకటేశ్వర్లు, జిల్లా బాధ్యులు సిహెచ్. రవికుమార్, కొమ్ము శ్రీనివాసరావు, పిఆర్టియు మండల అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, ఎర్రుపాలెం పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి బాబురావు, మర్రి కృష్ణయ్య, తెల్లమేకల శ్రీను, ఎం. నాగేశ్వరరావు, సిహెచ్. లెనిన్ బాబు, మహిళా ఉపాధ్యాయులు లక్ష్మీరాజ్యం, నాగమణి సాయి నగర్ కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, ఐలూరి కోటేశ్వరరెడ్డి, బివిస్ఎన్ఎల్ వెంకటేశ్వర్లు, రాజేష్, కిషోర్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు షర్మిల ఎంపిక



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎర్రుపాలెం మండలం రాజుపాలెం జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని దేవరాల షర్మిల జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైంది. ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన జూనియర్ బాలురు, సబ్‌జూనియర్ బాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీల్లో షర్మిల ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టు తరపున ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగనున్న అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల్లో ఖమ్మం జిల్లా తరఫున షర్మిల పాల్గొననుంది. జిల్లా జట్టుకు ఎంపికైన షర్మిలను,విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ తీర్చిదిద్దుతున్న పీఈటీ గోపిరెడ్డిని, విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్తున్న ప్రధానోపాధ్యాయురాలు రత్నమ్మను,గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు అభినందించారు. జిల్లా స్థాయి పోటీల్లో షర్మిల మరింత ప్రతిభ కనబరచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## ప్రపంచమే గర్వించదగ్గ మేధావి అమరజీవి సీతారాం ఏచూరి

- **బీజేపీ ప్రమాదకర విధానాలను వ్యతిరేకంగా పోరాడిన యోధుడు**



**బోనకల్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** ప్రపంచమే గర్వించదగ్గ నాయకుడు, మేధావి, అమరజీవి సీతారాం ఏచూరి అని సీపీఐ(ఎం) మధిర డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు పాపినేని రామ నరసయ్య, దొండపాటి నాగేశ్వరరావు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ నాగుల్ పాషా, బొడ్డు మధు అన్నారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో సీతారాం ఏచూరి రెండవ వర్ధంతిని పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీతారాం ఏచూరి లాంటి మేధావి ఈ భారతదేశం కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ కమ్యూనిస్టు దేశాలతో స్నేహ సంబంధాలను కొనసాగించడంలో సీతారాం ఏచూరి అగ్రగన్యుడు అన్నారు. ఆయన స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కిలారు సురేష్, జొన్నలగడ్డ సునీత, బంధం శ్రీనివాసరావు, గుగులోతు నరేష్, కూచిపూడి మురళి, తెల్లాకుల శ్రీనివాస రావు, కుక్కల కోటేశ్వర రావు, మచ్చ గురవయ్య, బిల్లా విశ్వనాథం, గద్దె రామారావు, ఏసుపోగు బాబు, పొన్నం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకకు మువ్వా విజయబాబు



**కల్లూరు, సెప్టెంబర్ 13 : ప్రజా జ్యోతి** ఆంధ్రజ్యోతి రిపోర్టర్ షేక్ మున్నాఫ్ కుమార్తె అర్ఫియా, ఆసిఫ్ అలీ నిశ్చితార్థ వేడుకకు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ ముప్వా విజయ్ బాబు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అర్ఫియా ఆసిఫ్ ఆలీ నూతన జంటకు శుభాకాంక్షలు తెలిపారు. వారి భవిష్యత్తు జీవితాంతం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బేతుపల్లి గ్రామ సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటేపల్లి కిరణ్, పెద్దలు ఎండి అబ్బాస్, దామల దయాకర్ కార్యకర్తలు పొంగులేటి ముప్వ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్‌ను రద్దు చేయాలి

- **నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి**




**బోనకల్, సెప్టెంబర్13 (ప్రజా జ్యోతి)** :యూరియా యాప్ ను రద్దు చేయాలని రైతు సంఘం డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు అన్నారు. బోనకల్ స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ గుగులోతు నరేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు మాట్లాడుతూ... రైతులు ఇప్పటికే అధిక పెట్టుబడి ఖర్చులు, పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం,సాగు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనికి తోడు యూరియా కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్ విధానం రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. వ్యవసాయ పనులు చేసుకోవాల్సిన రైతులను యాప్‌లు, ఆన్‌లైన్ ప్రక్రియల పేరుతో ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు సులభంగా అందుబాటులో ఉండేలా చూడాలని, యూరియా యాప్‌ను తక్షణమే రద్దు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు కిలారు సురేష్ మాట్లాడుతూ... కార్మికులు ఎన్నో సంవత్సరాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ బలహీనపరిచే ప్రమాదం ఉందన్నారు. కనీస వేతనాలు, పని భద్రత, సామాజిక భద్రత, కార్మిక సంఘాల హక్కులు వంటి అంశాలను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులు, వ్యవసాయ కూలీల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటాలను బలోపేతం చేస్తామని తెలిపారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాగుల్ పాషా, జిల్లా కార్యదర్శి బొడ్డు మధు మాట్లాడుతూ... రాష్ట్రంలో నిరుద్యోగ యువత సమస్య తీవ్రంగా ఉందన్నారు. విద్యార్హతలు ఉన్నప్పటికీ సరైన ఉద్యోగ అవకాశాలు లేక అనేకమంది యువత సంవత్సరాల తరబడి పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ నిరాశకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి వెంటనే నియామక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిరంతర జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి, ప్రతి శాఖలోని ఖాళీల వివరాలను ప్రకటించి, నిర్ణీత కాలపరిమితిలో ఉద్యోగ నియామకాలు పూర్తి చేయాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు పరస్పరం సంబంధం కలిగినవేనని నాయకులు పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఐక్య ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు, సిఐటియు జిల్లా నాయకులు కిలారు సురేష్, బోనకల్ మండల కన్వీనర్ గూగులోతు నరేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాగుల్ పాషా, జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, మండల నాయకులు ఉపేందర్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం ఒక్కటైన కలం



- **ఐక్యవేదికగా యూనియన్లు, ప్రెస్‌క్లబ్‌లు.. ఉమ్మడి హక్కుల సాధనే ప్రధాన లక్ష్యం**
- **సత్తుపల్లి జర్నలిస్టుల ఐక్యత రాష్ట్రానికే ఆదర్శం**

**సత్తుపల్లి సెప్టెంబరు13(ప్రజా జ్యోతి)**వార్తలు వేరు కావచ్చు--- సంస్థలు వేరు కావచ్చు--- కానీ జర్నలిస్టుల హక్కుల విషయంలో అందరం ఒక్కటే అనే నినాదంతో సత్తుపల్లి జర్నలిస్టులు ఐక్యతకు నూతన బాటలు వేశారు. వివిధ జర్నలిస్టు యూనియన్లు, ప్రెస్‌క్లబ్‌ల ప్రతినిధులు ఒకే వేదికపైకి చేరి ఉమ్మడి హక్కుల సాధనే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.సదాశివునిపేట లో నిర్వహించిన జర్నలిస్టుల ఐక్యవేదిక సమావేశం స్నేహపూర్వక, ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది. చాలాకాలం తర్వాత వివిధ సంఘాలకు చెందిన జర్నలిస్టులు ఒకే వేదికపై కలుసుకుని పరస్పరం ఆత్మీయంగా పలకరించుకుంటూ, అభిప్రాయాలను పంచుకుంటూ ఉత్సాహంగా సమావేశంలో పాల్గొన్నారు. మొత్తం కార్యక్రమం ఒక జర్నలిస్టుల కుటుంబ ఆత్మీయ సమ్మేళనాన్ని తలపించింది.

### అందరం ఐక్యంగా ఉందాం..

సమావేశంలో సీనియర్ రిపోర్టర్ బీవీ రామారావు మాట్లాడుతూ---"అందరం ఐక్యంగా ఉందాం--- జర్నలిస్టుల సమస్యలు, హక్కుల సాధన కోసం కలిసికట్టుగా ముందుకు సాగుదాం" అని పిలుపునిచ్చారు.జర్నలిస్టుల మధ్య చిన్నచిన్న భేదాలు ఉన్నా వాటిని పక్కనపెట్టి, అందరికీ సంబంధించిన సమస్యలపై ఒకే గొంతుకగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యతతోనే జర్నలిస్టుల హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు.

### హక్కుల సాధనకు ఐక్యతే బలం

ముఖ్య ప్రసంగీకులు సీనియర్ జర్నలిస్టు యం.డి. షైబుధిన్ మాట్లాడుతూ--- జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం అన్ని యూనియన్లు, ప్రెస్‌క్లబ్‌లు ఒకే వేదికపైకి రావడం అభినందనీయమన్నారు.ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు తమ సమస్యల పరిష్కారం కోసం కూడా సమష్టిగా ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సంఘాలు వేరైనా జర్నలిస్టుల హక్కుల విషయంలో అందరి లక్ష్యం ఒక్కటే కావాలని సూచించారు.

### జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలే ప్రధాన లక్ష్యం

జర్నలిస్టుల సంక్షేమంలో భాగంగా ఇళ్ల స్థలాల సాధనకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజల సమస్యలను నిత్యం అధికారుల దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టులు--- తమ సొంత ఇంటి కలను సాకారం చేసుకునేలా ప్రభుత్వంపై ఉమ్మడిగా ఒత్తిడి తీసుకురావాలని అభిప్రాయపడ్డారు."ప్రజలకు గొంతుకగా నిలిచే జర్నలిస్టుకు సొంత ఇంటి చిరునామా ఉండాలి" అనే ఆకాంక్ష సమావేశంలో బలంగా వ్యక్తమైంది.

### సత్తుపల్లి నుంచి రాష్ట్రానికి ఆదర్శ సందేశం

జర్నలిస్టు యూనియన్లు, ప్రెస్‌క్లబ్‌లు వేర్వేరుగా ఉన్నప్పటికీ--- హక్కుల సాధన విషయంలో అందరూ ఒక్కటిగా నిలవవచ్చని సత్తుపల్లి జర్నలిస్టులు చాటి చెప్పారు.సంస్థాగత విభేదాలను పక్కనపెట్టి, స్నేహ భావంతో ఒకే వేదికపై కలసి పనిచేయడం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల జర్నలిస్టులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు.

### కలం వేర్వేరు చేతుల్లో ఉండొచ్చు---

కానీ జర్నలిస్టుల హక్కుల కోసం ఆ కలం రాసే అక్షరం ఒక్కటే కావాలి అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని సమావేశం పిలుపునిచ్చింది.

### జర్నలిస్టుల సమస్యలు ఎవరివో కాదు---

అందరివని, హక్కులు కూడా ప్రతి జర్నలిస్టుకు సమానంగా అందాలని, అందుకోసం ఐక్యంగా అడుగు--- సమష్టిగా పోరాటం--- ఉమ్మడిగా సాధన అనే నినాదంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు.సత్తుపల్లి జర్నలిస్టుల మధ్య కనిపించిన ఈ ఐక్యత, ఆత్మీయత, స్నేహభావం రాష్ట్ర జర్నలిస్టు సమాజానికే ఒక ఆదర్శంగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు.